నేడు ప్రపంచ ఆహార భద్రతపై అవగాహన

వ్యవసాయ యూనివర్సిటీ, ఆగస్టు 13 : నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఐసీఏఆర్ – నార్మ్) సమావేశపు హాల్‌లో బుధవారం ప్రపంచ ఆహార భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏఐడియా సీఈఓ డా.చందువినాయగం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో అంతర్జాతీయ వెంచర్ క్యాపిటల్ మార్కెట్ అంచనాలపై సుదీర్ఘంగా చర్చ జరుగనుందన్నారు. అగ్రి బయోటెక్నాలజీ స్టార్టప్‌లకు కీలకమైన వేదికగా ఉంటుందన్నారు. విదేశీ వ్యవస్థాపకుడు, వెంచర్ క్యాపిటలిస్టు మిస్టర్ అభి ముఖర్జీ కార్యక్రమంలో పాల్గొని చర్చించనున్నారని తెలిపారు. నార్మ్ ఇంకుబేషన్ సెంటర్‌లో డీబీటీ, బరాక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్లోబల్ బయో ఇండియన్ (జీబీఐ) సదస్సు పెద్ద ఎత్తున జరుగనుందన్నారు.

శంషాబాద్ మున్సిపల్ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 13 : శంషాబాద్ మున్సిపల్ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మునుగాల సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలువురు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వచ్చే విధంగా రెడ్డి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో రెడ్డి సంఘం నాయకులు శంకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, జగ్జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై శంఖారావానికి అనూహ్యస్పందన



ప్రజల నుంచి ఫిర్యాదులు వింటున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

కాలనీ సంక్షేమ సంఘాల సమస్యలు వింటున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, ఆగస్టు 13 : ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పై జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమస్యలపై మంగళవారం శంఖారావం సదస్సును నిర్వహించారు. వెంగళరావునగర్ డివిజన్‌లోని సిద్ధార్థ నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమస్యలపై శంఖారావం కార్యక్రమానికి రెవెన్యూ, బల్దియా, విద్యుత్, జలమండలి, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు తెలియజేసేందుకు పెద్దసంఖ్యలో స్థానికులు తరలివచ్చారు. సమస్యకు సంబంధించిన దరఖాస్తును స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, రోడ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు సమస్యల్ని విన్నవించుకోవడానికి జనం పోటెత్తారు. మధురానగర్, సిద్ధార్థ నగర్, కల్యాణ్ నగర్ వెంచర్ వన్, శ్రీనివాస్ కాలనీ వెస్ట్ సంక్షేమ సంఘాల నాయకుల ఎమ్మెల్యే మాగంటికి దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ..ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సమస్యలపై శంఖారావం సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఇస్లావ్ నాయక్, ఈఈ రాజ్‌కుమార్, ఎల్అక్ట్రికల్ డి.ఈ.నరేందర్ రెడ్డి, జలమండలి డీజీఎం వాహబ్, ఖైరతాబాద్ ఆర్ఐ సురేశ్, సివిల్ సప్లై అధికారి నజీరుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు విజయ్ ముదిరాజ్, శ్యామ్ రావు, అంబటి రామకృష్ణ, సురేశ్, పవన్, పూజారి బాలరాజు పాల్గొన్నారు.

18న గంగా తెప్పోత్సవం..

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సాయికుమార్, మహేందర్‌బాబు

ఖైరతాబాద్, ఆగస్టు13: గంగా తెప్పోత్సవాన్ని 18న నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గంగా తెప్పోత్సవ కమిటీ అధ్యక్షుడు మల్కు మహేందర్‌బాబు వెల్లడించారు. మంగళవారం లక్డీకాపూల్‌లోని వాసవి సేవా కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్‌లోని ఏడుగుళ్ల నుంచి గంగ తెప్ప, 525 బోనాలు, కళాకారుల ఆటపాటల మధ్య శోభాయాత్ర మొదలవుతుందన్నారు. ట్యాంక్‌బండ్‌పై గంగమ్మతల్లి ఆలయం వరకు సాగుతుందని చెప్పారు. ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులను ఆహ్వానిస్తున్నామన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీల సమాఖ్య చైర్మన్ మొట్టు సాయికుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. సాయికుమార్ మాట్లాడుతూ.. తెప్పోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది గంగ పుత్రులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు మంగళపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి పూస నర్సింహ, కోశాధికారి కాపరనేని లింగం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్

పల్లె అభివృద్ధికి మనవంతుగా కృషిచేయాలి

వ్యవసాయ యూనివర్సిటీ, ఆగస్టు 13 : పల్లె అభివృద్ధికి మనవంతు కృషిచేయాలని రూరల్ డెవలప్‌మెంట్ కేంద్ర మంత్రి శివరాజసింగ్ చౌవాన్ అన్నారు. మంగళ వారం రంగారెడ్డిజిల్లా రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిసిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ (ఎన్.ఐ.ఆర్.డి.–పీఆర్) సమావేశపు మందిరంలో 66వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి కేంద్రమంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డైరెక్టర్ జనరల్ డా.నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రధానంగా గ్రామీణ ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అమలు కావాలని సూచించారు. వెదురుతో రూ.4 లక్షలలోపే తక్కువ ఖర్చుతో గృహనిర్మాణం చేపట్టవచ్చని సూచించారు. పి.ఎం.జి.ఎస్.వై., పి.ఎం.ఏ.వై . పథకాలను సద్వినియోగించుకోవాలని .సూచించారు. కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్ సహాయ మంత్రి కమలేశ్ పవార్,అధికారులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

హిందువులపై దాడులు అమానుషం

అత్తాపూర్‌లో క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ సంగీత, నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 13 : బంగ్లాదేశ్‌లో హిందువుల దేవాలయాలు, హిందూ మహిళలపైన జరుగుతున్న దాడులు అమానుషం అని అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీశంకర్ అన్నారు. దాడులకు నిరసనగా రాంబాగ్ గ్రౌండ్ నుంచి నందిముస్లాయిగూడ హనుమాన్ ఆలయం వరకు శాంతి యుతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్, పెంజర్ల వెంకట్ రెడ్డి, విజయ్, శశికాంత్, ముఖేశ్, సులిగే వెంకటేశ్ పాల్గొన్నారు.

మారణహోమాన్ని ఆపాలి

మణికొండ : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణ హోమాన్ని ఖండిస్తూ సోమవారం మణికొండలోని వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాయదుర్గం, మణికొండ, పుప్పాలగూడ, నెక్కాంపూర్, అల్కాపూర్ ప్రాంతాల్లో భారీర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులు బిక్కుబిక్కుమంటూ ఇండ్లను వదిలేసి తలదాచుకుంటున్నారన్నారు. బంగ్లాదేశ్ ఆర్మీతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని, మైనార్టీలుగా ఉన్న హిందువులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అమానుషంగా దాడులు చేయడం, దారుణంగా చంపేయడం, అమ్మాయిల్ని అత్యాచారం చేయడం, బ్రతికుండగానే కాల్చడం, ఇండ్లను తగులబెట్టడం, నాశనం చేయడం, దేవాలయాలు, గోపురాలను తగలబెట్టడం, పడగోట్టడం ఇలాంటి ఎన్నో వికృతమైన చేష్టలు అల్లరిమూకలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో మారణ హోమాన్ని ఖండిస్తు ర్యాలీ చేపడుతున్న నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

హిమాయత్‌నగర్, ఆగస్టు 13 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. రూ.1.10 కోట్లతో వీధి నం.16, అవంతినగర్‌లో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం కార్పొరేటర్ మహాలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ ప్రేరాజు, నారాయణగూడ జలమండలి మేనేజర్ మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యతిరాజ్, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్ గౌడ్, సర్వరాజ్,అశోక్ పాల్గొన్నారు.

బండ్లగూడ, ఆగస్టు13 : ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామని మేయర్ లతాప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫైన్‌ఆర్ట్స్ కాలనీ, విఘ్నేశ్వర కాలనీల్లో మంగళవారం ఆమె డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డితో కలిసి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. త్వరలోనే అన్ని కాలనీల్లో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసి సీసీ రోడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఫైన్‌ఆర్ట్స్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

వెంగళరావునగర్ : రహ్మత్‌నగర్ డివిజన్‌లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం వాటర్ వర్క్స్ మేనేజర్ సూర్య ప్రకాశ్‌తో కలిసి డివిజన్‌లోని పలు బస్తీలలో పర్యటించి పనులను పరిశీలించారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి రాందాస్ అథవాలే హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ మంత్రివర్గంలో మూడోసారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రాందాస్ అథవాలేను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఇన్‌చార్జి పేరం శివనాగేశ్వర్ రావు, జాతీయ ఉపాధ్యక్షులు బెగుళ్ల నాగేశ్వర రావు, జాతీయ కిసాన్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ సన్మానించారు.

-ఖైరతాబాద్

జాతీయ సమైక్యత పెంపొందించాలి

మణికొండలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మణికొండ, ఆగస్టు 13 : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మహిళా మోర్చా జిల్లా ఆధ్వర్యంలో ఆంధ్రా బ్యాంకు సర్కిల్ నుంచి మధ్రచెట్టు సర్కిల్ వరకు మంగళవారం జాతీయ జెండా పట్టుకోని హర్ ఘర్ తిరంగాలో భాగంగా ఇంటింటికీ జాతీయ జెండాను పంపిణీ చేశారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సి.బీరప్ప, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఇంద్ర, కౌన్సిలర్స్ శ్వేత, వందన, కో – ఆప్షన్ సభ్యులు లక్ష్మి, మహిళా నాయకులు వీణ సేవక్, లతాశ్రీ, భువనేశ్వరి, గౌరి, జిల్లా నాయకులు ఎం.రాఘవరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్యచారి, వేణు, మనోజ్, సంగీత, సుజాత పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి : జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడికే జనార్దన్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలను ప్రజలకు అందజేశారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరిలో జాతీయ భావం, ఐక్యమత్యం పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ పొన్నమౌని మల్లేశ్ యాదవ్, బండి నరోత్తం రెడ్డి, భవానిదాస్ పాల్గొన్నారు.

ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 13 : ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్షా ఫీజును స్వీకరిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ మెయిన్, రెండో సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షా ఫీజును 16వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. పరీక్షలను ఈ నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీలను వెల్లడిస్తామన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పీజీ కోర్సుల పరీక్షల తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.os mania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఎస్సీ ఆనర్స్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎస్సీ ఆనర్స్ (సీబీసీఎస్) సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.os mania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంఘం నూతన సభ్యులు

నాయీ బ్రాహ్మణుల హక్కుల సాధనకు కృషి

నాయీ బ్రాహ్మణుల నూతన కమిటీ ఎన్నిక

బండ్లగూడ, ఆగస్టు 13 : నాయీ బ్రాహ్మణుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని నాయీబ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పాల్వాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా సుధాకర్, యాదేశ్, ఉపాధ్యక్షులుగా నవీన్, శ్రీధర్, కోశాధికారి రాకేశ్, మనీకాంత్, సంయుక్త కార్యదర్శులుగా అనిల్, బాలు, ప్రచార కార్యదర్శులుగా శ్రీనివాస్, సాయిబాబా, సలహాదారులుగా గురు, విష్ణు, సభ్యులుగా శివయ్య, ముద్దప్ప, నర్సింహులు, రాజు, నర్సింహులు, శంకర్, భీమప్ప, మహేశ్, అనిల్, సంజీవ, సునీల్, శేఖర్, రవికుమార్, భీమ్‌రావు, శ్రీకాంత్, గణేశ్, రమేశ్, సాయి, రాఘవేంద్ర, చలపతి, రాజు, శ్రీనివాస్, సాయి తదితరులను ఎన్నుకున్నారు.

నూతన న్యాయచట్టాలను రద్దు చేయాలి

హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో బిల్లుల ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

హిమాయత్‌నగర్,ఆగస్టు 13 : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన న్యాయ చట్టాలు ప్రజాస్వామ్యానికి పాతర వేసే విధంగా ఉన్నాయని, వాటిని తక్షణమే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నేర్లకంటి శ్రీకాంత్ కోరారు. నూతన న్యాయ చట్టాల బిల్లుల ప్రతులను మంగళవారం హిమాయత్‌నగర్ వైజంక్షన్‌లో దహనం చేశారు. ఏఐవైఎఫ్ నగర నాయకులు షేక్ మహమూద్,కంపల్లి కల్యాణ్,అనిల్‌కుమార్,వంశీ,పంజాల జగన్‌గౌడ్, నితిన్, ప్రవీణ్, రజినీకాంత్, అంజన్, అరుణ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. శ్రావణ మాసం రెండవ మంగళవారం సందర్భంగా నారాయణగూడలోని భూలక్ష్మి దుర్గాదేవి ఆలయంలో 25 వేల పండ్లతో అమ్మవారిని ఆలంకరించి అన్నదానం చేశారు. కార్పొరేటర్ అమ్మ వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో భూలక్ష్మి ఆలయం కమిటీ అధ్యక్షుడు తోట శివకుమార్ ముదిరాజ్, చైర్మన్లు ఐలమ్మ, శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోవింద్, లీగల్ అడ్వైజర్ సంధ్య, కాంగ్రెస్ నాయకులు జావీద్, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

- హిమాయత్‌నగర్

ఖైరతాబాద్ డివిజన్‌లోని తుమ్మలబస్తీలో రూ.19.98లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సమైక్య భారతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, కార్యవర్గ సభ్యులు ఎం. కోటేశ్వర రావు, ఎం. కుమార్, భరత్ పాల్గొన్నారు.

- ఖైరతాబాద్

నేడు మిమిక్రీ శ్రీనివాస్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదర్శన

నారాయణగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి

హిమాయత్‌నగర్,ఆగస్టు13 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నేడు (బుధవారం) నారాయణగూడలోని జీవీఆర్ కరాటే అకాడమిలో మిమిక్రీ శ్రీనివాస్ 15 నిమిషాల్లో 78 రకాల ధ్వనులను ప్రదర్శించి వరల్డ్ రికార్డ్ చేయబోతున్నాడు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణను మంగళవారం అకాడమీ ప్రాంగణంలో హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి, ప్రతినిధులు జగదీశ్ చంద్ర, కె.రాజేశ్వరి, కరీం, అమృతరెడ్డి, నిధివర్మ పాల్గొన్నారు.